

సభా ప్రాంగణ వ్యూ



ర్యాంప్, గ్యాలరీలు



గ్యాలరీలోకి ఎంట్రన్స్ వద్ద మెటల్ డిటెక్టర్లు

ఏర్పాట్లు సిద్ధం

కావలిలో శనివారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించే 'మేమంతా సిద్ధం' సభకు ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగించే వేదికతో పాటు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులకు చేరువుగా వెళ్లి పలుకరించేందుకు వీలుగా ర్యాంప్‌ను ఏర్పాటు చేశారు. సుమారు లక్షన్నరకు పైగా హాజరయ్యే పార్టీ శ్రేణులు కూర్చొనే విధంగా తొక్కిసలాటకు అవకాశం లేకుండా గ్యాలరీలు, కుర్చీలు సిద్ధం చేశారు. ఇప్పటికే సభా ప్రాంగణాన్ని, పరిసరాలను భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకుంది. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేశారు. ప్రతి గ్యాలరీలోకి వెళ్లే ఎంట్రన్స్ వద్ద మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణం చుట్టూ ఫ్లడ్ లైట్ల వెలుగులు సిద్ధం చేశారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిర్వాహకులకు అవసరమైన సూచనలు చేశారు.

– కావలి



గ్యాలరీలు ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం



సభా ప్రాంగణం చుట్టూ ఏర్పాటు చేసిన ఫ్లడ్ లైట్లు



ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

క్లుప్తంగా

అనారోగ్య బాధితుడికి ఆర్థిక సాయం



అనారోగ్య బాధితుడికి ఆర్థిక సాయం అందజేస్తున్న డాక్టర్ ప్రణీత్ చౌదరి

ఆత్మకూరురూరల్: మండలంలోని కరటంపాడు పంచాయతీ సాతానుపల్లికి చెందిన చింతా వెంకట్రావు అనారోగ్యం బాధపడుతుండగా ఆత్మకూరులోని శ్రీ వెంకటేశ్వర ప్రజా వైద్యశాల ఎండీ డాక్టర్ జాగర్లమూడి ప్రణీత్ శుక్రవారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. డాక్టర్ వింజం దొరసానమ్మ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఈ సాయం అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కుమార్, తోడేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఇమామ్‌లు, మౌజన్లకు ఆర్థిక సాయం



ఆత్మకూరు పెద్ద మసీదులో మౌజన్, ఇమామ్‌లకు నగదు సాయం అందజేస్తున్న బొమ్మిరెడ్డి తారకనాథ్ రెడ్డి

ఆత్మకూరు: రంజాన్ మాసం పురస్కరించుకుని నెల రోజుల పాటు దీక్షతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న మసీదు, దర్గాల ఇమామ్‌లు, మౌజన్లకు బీఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైఎస్సార్‌సీపీ యువనేత బొమ్మిరెడ్డి తారకనాథ్‌రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. మూడేళ్లుగా ఏటా రంజాన్ పండగ సందర్భంగా ఇమామ్, మౌజన్లకు ఆర్థిక సాయం అందజేయడం ట్రస్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం పట్టణంలోని పెద్ద మసీదు (జామియా మసీదు)లో పట్టణ, రూరల్ మండలంలోని సుమారు 40 మంది మౌజన్, ఇమామ్‌లకు రూ.2 వేలు చొప్పున అందజేశారు. ముస్లింలు అందరూ రానున్న రంజాన్ పండగను కుటుంబ సభ్యులతో సంతోషకరంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మసీదు ముత్తవల్లి షేక్ అహమ్మద్, కార్యదర్శి సాధిక్ హుస్సేన్, షేక్ జహీర్, ఎండీ ముజ్జు, సయ్యద్ మున్నా, తదితరులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని వృద్ధుడికి తీవ్రగాయాలు



వైద్యశాల్లో చికిత్స పొందుతున్న మౌలాలి

ఉదయగిరి: రోడ్డుపై నడిచి వెళ్తున్న ఓ వృద్ధుడిని జీవాల లోడుతో వెళ్తున్న ట్రక్ ఆటో ఢీకొనడంతో తీవ్రగాయాలైన ఘటన గురువారం రాత్రి మండలంలోని కొత్తపల్లి వద్ద జరిగింది. పోలీసుల సమాచారం మేరకు గ్రామానికి చెందిన కారుమంచి మౌలాలి దేకూరుపల్లెకు నడిచి వెళ్తున్నాడు. అదే సమయంలో జీవాల లోడుతో కుర్రపల్లి వైపు వెళ్తున్న ట్రక్ ఆటో వృద్ధుడిని ఢీకొని కొంత దూరం ఈడ్చుకెళ్లింది. దీంతో మౌలాలికి తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తీసుకెళ్లారు. సమాచారం తెలుసుకున్న ఏఎస్ఐ శ్రీనివాసులు తన సిబ్బందితో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. జీవాలను యజమానులకు అప్పగించామని, డ్రైవర్ పరారీలో ఉన్నాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



జమ్మవరంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

అనుమసముద్రంపేట: మండలంలోని జమ్మవరంలో వైఎస్సార్‌సీపీ నేతలు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను అందజేస్తూ సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా.. ఇంటికి పథకాలు రావాలన్నా.. ఇంటి వద్దనే పనులు జరగాలన్నా.. తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కొనసాగించాలని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డి పోటీ చేస్తున్నారని, వారిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, జేసీఎస్ కన్వీనర్ పులిమి రమేష్‌రెడ్డి, నాయకులు వెంకటమణయ్య, రసూల్, మాజీ మండల కో–ఆప్షన్ సభ్యులు రియాజ్ అహ్మద్, ఏ కోటిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తిరుమలనాయుడు, శ్రీనివాసులరెడ్డి, కొండారెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, సర్పంచ్ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మేమంతా సిద్ధం' సభకు విస్తృత ఏర్పాట్లు



విలేకరుల సమావేశంలో స్థానిక నేతలతో కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- 1.50 లక్షల మందికి పైగా హాజరయ్యే అవకాశం
- 15 ఎకరాల స్థలంలో సభాస్థలితో పాటు పార్కింగ్ ఏర్పాట్లు
- ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు
- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: పట్టణంలోని వెంగాయగారిపాళెం బైపాస్ వద్ద శనివారం నిర్వహించనున్న 'మేమంతా సిద్ధం' బహిరంగ సభకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేమంతా సిద్ధం సభ ఏర్పాట్లను శుక్రవారం ఆయన వివరించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రలో భాగంగా వెంగాయగారిపాళెం కూడలి వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 15 ఎకరాల స్థలంలో సభ ఏర్పాటు చేయడంతో పాటు వాహనాల పార్కింగ్‌కు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే మేమంతా సిద్ధం సభకు సుమారు 1.50 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉన్నట్లుగా అంచనా వేసి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఒక్క కావలి నియోజకవర్గం నుంచే 50 వేల మందికిపైగా రానున్నట్లు తెలిపారు. ఐదేళ్ల పాటు సంక్షేమ పాలన ద్వారా ప్రతి కుటుంబానికి అండగా నిలిచిన జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు పార్టీ అభిమానులు, కార్యకర్తలతో పాటు సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. గతంలో అద్దంకిలో నిర్వహించిన సిద్ధం సభకే నియోజకవర్గం నుంచి భారీగా తరలి వెళ్లారని, వాహనాలు కూడా సరిపోక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. ఈ దఫా అటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు నుంచి ప్రజలే స్వచ్ఛందంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారని వివరించారు. దేశంలో ఏ నాయకుడికి లేని విధంగా అఖండ జన సందోహం జగన్ వెంటనే ఉందన్నారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ స్థానాలు క్లీన్‌స్వీప్ చేసి జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా అందజేయనున్నట్లు తెలిపారు.

ఇంటింటా సంక్షేమం జగన్ పాలనలోనే సాధ్యం



నారంపేట ఎస్సీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆత్మకూరురూరల్: ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించి లబ్ధిదారులకు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మీ, జేసీఎస్ మండల కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర అన్నారు. మండలంలోని నారంపేట, నాగులపాడు గ్రామాల్లో శుక్రవారం ఆత్మకూరు వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డికి మద్దతుగా వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలనలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అందుకున్న ప్రతి కుటుంబం ఆ పథకాలు కొనసాగించాలంటే మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో బోయలచిరివెళ్ల, నాగులపాడు, పమిడిపాడు సర్పంచ్‌లు బొలిగర్ల వెంకటేశ్వర్లు, వెంకట రమణారెడ్డి, మాలేపాటి సతీష్ నాయుడు, సొసైటీ అధ్యక్షుడు సానా వేణుగోపాల్ రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఏడెం పెంచలరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవడం కనీస బాధ్యత

- కలెక్టర్ హరినారాయణన్



మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

చేజర్ల: ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరినారాయణన్ తెలిపారు. శుక్రవారం చేజర్ల ఎస్టీ కాలనీలో ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమంలో గిరిజనులకు ఓటు హక్కు ప్రాధాన్యత, వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అంబేడ్కర్ మనకు కల్పించిన రాజ్యాంగంలో కుల, మతాలకు అతీతంగా 21 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించినట్లు తెలిపారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకుని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోరారు. క్షేత్ర స్థాయిలో వెనుక బడిన ప్రాంతాల్లో ఓటర్లను చైతన్య పరిచేందుకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికి వచ్చి మీ పోలింగ్ కేంద్రం ఎక్కడ ఉందో తెలుపుతారని, ఓటర్లకు స్లిప్‌లు అందజేస్తారన్నారు. మంచి నీరు, కుర్చీలు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేస్తారని తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారు ఈ నెల 14వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటును స్వేచ్ఛగా నిజాయితీగా, నిర్భయంగా వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కే మధులత, తహసీల్దార్ గోపికృష్ణ, ఎంపీడీఓ ఎస్.కరిముల్లా ఎస్సై ప్రభాకర్ పాల్గొన్నారు.

బోడిపాడు పోలింగ్ కేంద్రం తనిఖీ

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. మండలంలోని బోడిపాడు ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో గతంలో జరిగిన ఘటనలు, చేపట్టిన, చేట్టాల్సిన ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారి మధులతను అడిగి తెలుసుకున్నారు. సమస్యాతక కేంద్రాల్లోని ఓటర్లందరూ భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించాలని సూచించారు. అనంతరం ఓటర్లతో మాట్లాడుతూ వారి ఓటు ఎక్కడ ఉంది.. గతంలో ఎక్కడ వేశారు.. తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛందగా స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

చేజర్ల: మండలంలోని బోడిపాడు సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మార్పుల కారణంగా సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ మన్మధరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతులు పూర్తయ్యే వరకు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు విద్యుత్ ఉండదని తెలిపారు.

మేమంతా సిద్ధం సభకు తరలిరావాలి

కలిగిరి: కావలిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం చేపట్టనున్న మేమంతా సిద్ధం సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కాటం రవీంద్రారెడ్డి శుక్రవారం తెలిపారు. మండలంలోని 23 పంచాయతీల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి వెళ్లాలని వారు కోరారు.

టీడీపీ ప్రచారానికి ప్రజాస్పందన కరువు

- సభకు ముఖం చాటేసిన మండల నేతలు
- అర్ధాంతరంగా వెనుదిరిగిన వేమిరెడ్డి



సభ సమయానికి ముందు పలుచగా ఉన్న జనాలు

చేజర్ల: చేజర్లలో టీడీపీ ఆత్మకూరు అభ్యర్థి ఆనం రామనాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాగళం ప్రచారానికి ప్రజాస్పందన కరువైంది. ర్యాలీ అనంతరం సభ ఏర్పాటు చేశారు. టీడీపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. అయితే స్థానిక టీడీపీ నేతలు ముఖం చేయడంతో ప్రచార ర్యాలీకే జనం కరువయ్యారు. ఈ క్రమంలో వేమిరెడ్డి బస్టాండ్ సెంటర్‌లో ప్రచార రథంపై నుంచి నాలుగు మాటలు మాట్లాడేసి అక్కడి నుంచి వెనుతిరిగి నెల్లూరుకు వెళ్లిపోయారు. ఆనం, కొమ్మి ఆధ్వర్యంలో ఆ పార్టీలో ఉన్న కొద్ది మంది నాయకులు హాజరు కావడంతో సభ వెలవెలపోయింది. సభకు డబ్బులిచ్చి జనాన్ని సమీకరించినా.. అంతంత మాత్రంగానే హాజరయ్యారు. వారంతా సభ పూర్తయ్యే వరకు కూడా లేకుండా వెళ్లిపోయారు. కొద్ది సంఖ్యలో కూడా కార్యకర్తలు హాజరు కావడంతో మండల నాయకులపై పార్టీ నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు.

వైఎస్సార్‌సీపీ ప్రచారం



కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

మర్రిపాడు: మండలంలోని పొంగూరు కండ్రికలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పాలన కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా పోటీ చేస్తున్న ఎంపీ విజయసాయిరెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విన్నవించారు. కరపత్రాలను అందజేస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, సొసైటీ చైర్మన్ మాధవరెడ్డి, రేవూరు వేణుగోపాల్‌రెడ్డి, మాదాల సుబ్బారావు, కాశీరెడ్డి, మాధవ రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి



కర్కోరుపాళెంలో ప్రచారం నిర్వహిస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

- ఉదయగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి

జలదంకి: ప్రజా ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ఉదయగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని గట్టుపల్లి, కర్కోరుపాళెం గ్రామాల్లో విజయ సంకల్పయాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఒక వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఏపీని అభివృద్ధి చేశారన్నారు. పండుటాకుల పింఛన్ల పంపిణీలో రాజకీయాలతో పబ్బం గడుపుకుంటున్న అత్యంత దుర్మార్గుడు చంద్రబాబు అన్నారు. అతని నిజస్వరూపం బయట పడిందని, ప్రజల శాపనార్థాలు పెడుతున్నారన్నారు. వలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు కూటమి నాయకులు కక్ష కట్టారని ధ్వజమెత్తారు. పింఛను అందజేయకుండా వలంటీర్లను అడ్డుకున్న చంద్రబాబుకు వృద్ధులు, దివ్యాంగుల గోడు తప్పదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, నవరత్నాలు, గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్‌క్లినిక్ తదితరాల కోసం కోట్లు రూపాయలు ఖర్చు చేసి నూతన భవనాలు నిర్మించి గ్రామాల్లోనే ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. నాడు–నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వైద్యశాలల రూపు రేఖలు మార్చి ప్రతి పేద కుటుంబానికి కార్పొరేట్ విద్య, కార్పొరేట్ వైద్యం అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డేనన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండని ఎన్ఆర్ఐలను టీడీపీ అభ్యర్థులుగా టీడీపీ ప్రకటించిందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి తమ కార్యకర్తలకు అండగా ఉండే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, గట్టుపల్లి సర్పంచ్ కాకాణి ప్రశాంతి, ఎంపీటీసీ వట్టికాల వరమ్మ, నాయకులు వంటేరు రామచంద్రారెడ్డి, దేవరపల్లి రఘురామిరెడ్డి, బోడిమండ్ల కృష్ణారెడ్డి, ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, పుల్లి బాబుల్ రెడ్డి, గద్దె శ్రీహరి, గుమ్మడి రమేష్, ఆలూరి నరసారెడ్డి, కాకాణి మహదేవ, గుమ్మలంపాటి సుబ్బారావు, గుమ్మలంపాటి కళ్యాణ్, గోగుల కొండస్వాములు, పెసల రామిరెడ్డి, పెసల వెంకటేశ్వర్లురెడ్డి, వట్టికాల మాల్యాద్రి, కసుకుర్తి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి 15 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో విష్ణువర్ధన్‌రెడ్డి

అల్లూరు: వైఎస్సార్‌సీపీ నేత కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో అల్లూరు మండలం ఇస్కపల్లిపాళెం గ్రామానికి చెందిన ఆవుల పోలిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన 15 కుటుంబాలు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. విష్ణువర్ధన్‌రెడ్డి నివాసంలో వారికి వైఎస్సార్ సీపీ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, ఎంపీగా విజయసాయిరెడ్డి గెలుపు కోసం అందరం కృషి చేయాలని సూచించారు.

వైభవంగా వేంకటేశ్వరుడి గ్రామోత్సవం



ఆత్మకూరులో పద్మావతి, గోదాదేవి సమేత వేంకటేశ్వరుడి గ్రామోత్సవం సాగుతున్న దృశ్యం

ఆత్మకూరు: పట్టణంలోని జేఆర్‌పేటలో కొలువైన ఉన్న పద్మావతి, గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నాలుగు రోజులుగా కుంభాభిషేక మహోత్సవ విశేష పూజలు, హోమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దేవదేవేరుల కల్యాణ అనంతరం స్వామి, అమ్మ వార్లను విశేషంగా అలంకరించి శేష వాహనంపై ఆశీనులను చేసి అంగరంగ వైభవంగా గురువారం రాత్రి గ్రామోత్సవం నిర్వహించారు. ఆ వాహనాన్ని ప్రత్యేకంగా వివిధ రకాల పుష్పాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. గ్రామోత్సవంలో ముందు భాగాన ఆర్య వైశ్య మహిళల కోలాట నృత్యం, బాలికలతో నృత్యాలు సాగాయి. మేళతాళాలు, బాణసంచా వేడుకలతో సాగిన గ్రామోత్సవంలో భక్తులు తమ ఇళ్ల ముందుకు వచ్చిన స్వామి వారి ఉత్సవానికి కొబ్బరి కాయ చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామోత్సవంలో మహిళలు అధికంగా పాల్గొనడం విశేషం. ఆలయ నిర్వాహకులు ప్రసాదాలు పంపిణీ చేశారు.